కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో... టమాటా 37, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 60, క్యాప్సికమ్ 40, పచ్చకాకర 23, పందిరి బీర 35, క్యాబేజీ 14, క్యారెట్ 45, దొండ 18, గుండుబీన్స్ 45, గింజ చిక్కుడు 50, గోకరకాయ 23, కీర 18, దోసకాయ 13, బీట్‌రూట్ 28, ఉల్లిగడ్డ 20, ఆలుగడ్డ 24, చామగడ్డ 23, మొరంగడ్డ 35, కందగడ్డ 35, సొరకాయ 11, పొట్లకాయ 18, అరటికాయ 11, మునగకాయ 3–4, ముల్లంగి 5–6.
గమనిక: ఈ ధరలు గురువారం ఉదయం 9గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

జాతీయ జెండాల పంపిణీ



సనత్‌నగర్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ సీనియర్ నేత వెల్లాల రామ్మోహన్ ఆధ్వర్యంలో గురువారం సనత్‌నగర్‌లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్క ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి దేశ సమైక్యతను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. దేశభక్తి చాటేలా మువ్వన్నెల పతాకాలను రెపరెపలాడించాలని అన్నారు.


గొడుగుల పంపిణీ

రాంగోపాల్‌పేట్: చిరు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ అన్నారు. వర్షాల నేపథ్యంలో ఫుట్‌పాత్‌పై వ్యాపారులకు గురువారం ఆమె గొడుగులు పంపిణీ చేశారు. రాంగోపాల్‌పేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్‌కుమార్, హేమంత్‌సింగ్, రాజ్‌కుమార్, ఈశ్వర్, ఎల్లేష్, వేణుగోపాల్, మాణిక్యం ప్రభు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త కేంద్రాల ఏర్పాటుపై కసరత్తు

సనత్‌నగర్‌లో స్వల్పంగా పోలింగ్ బూత్‌ల పెరుగుదల

- ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200మంది ఓటర్లు ఉండేలా సర్దుబాటు
- ప్రస్తుతం 1200మందిపైగా ఉన్న పోలింగ్ బూత్‌లు 96
- ఏడు నెలల్లో 510 ఓట్లు పెరుగుదల



సనత్‌నగర్: నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల సవరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1200 మంది ఓటర్ల కంటే తక్కువగా ఉండేలా కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం చాలా వరకు కేంద్రాల్లో 1200 నుంచి 1500 మంది ఓటర్ల వరకు ఉన్నారు. మరికొన్ని కేంద్రాల్లో 1000 నుంచి 1200 మంది వరకు మాత్రమే ఉన్నారు. తక్కువగా ఉన్న చోట పెంచేలా, అలాగే ఎక్కువగా ఉన్న చోట తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఇప్పటివరకు కొన్ని చోట్ల ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉండగా వాటిని కూడా సరిదిద్దే పనిలో పడ్డారు. అలాగే పోలింగ్ కేంద్రం బౌండరీలను ఏర్పాటుచేసే మ్యాపింగ్ చేస్తూ ఆయా సరిహద్దుల పేర్లనూ పొందుపరిచే పనిలో నిమగ్నమయ్యారు.

ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1200లోపు ఓటర్లు..

ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్ల కంటే తక్కువగా ఉండాలి. ఇప్పటి వరకు ఎన్నికలు జరిగిన ప్రతిసారి 1200 కంటే ఎక్కువగా ఉన్న బూత్‌ల్లోనే అదనంగా ఏ, బీలుగా విభజించి పోలింగ్ సరళిని కొనసాగిస్తూ వచ్చారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో 97 లొకేషన్స్‌లో మొత్తం 229 పోలింగ్ బూత్‌లు ఉండగా 96 పోలింగ్ బూత్‌ల్లో 1200 మందికి పైగా ఓటర్లు ఉన్నారు. ఇక మీదట ఆ పోలింగ్ బూత్‌ల్లో 1200 మంది ఓటర్ల లోపు ఉండేలా చేపట్టిన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఆ మేరకు స్వల్పంగా 5–10 వరకు పోలింగ్ బూత్‌లు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్..?

ప్రతి ఇంటికీ వెళ్లి తమకు మరెక్కడా ఓటు హక్కు లేదని ధృవీకరణ పత్రాన్ని తీసుకునేందుకు త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను కూడా చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఎస్ఎస్ఆర్ (స్పెషల్ సమ్మరీ రివిజన్)లో భాగంగా ఓటరు జాబితాలో సవరణలు చేస్తూ వస్తున్నారు. ప్రతి ఐదేళ్ల కోసారి ఇంటెన్సివ్ రివిజన్ చేయాల్సి ఉన్నప్పటికీ చాలా ఏళ్లుగా ఆ ప్రక్రియను వాయిదా వేస్తూ వస్తున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలోనే ఆ ప్రక్రియను చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటరుకు ఒక ఫారం ఇచ్చి దానిని నింపి తీసుకోవడంతో పాటు వేరే చోట ఎక్కడా కూడా ఓటు లేదనే ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోనున్నారు. దీని ద్వారా వేరే చోట ఓటు ఉన్నా, చిరునామా మారినా, చనిపోయినా చుట్టుపక్కల వారి సంతకాలతో తొలగించే ఏర్పాట్లు చేయనున్నట్లు సమాచారం. ఇది పూర్తిస్థాయిలో అమలైతే మాత్రం గణనీయంగా ఓట్లు తగ్గుతాయి.

ఏడు నెలల్లో 510 ఓట్లు పెరుగుదల..

జనవరిలో విడుదలైన ఎస్ఎస్ఆర్ తుది జాబితా అనంతరం చేపట్టిన సవరణ ప్రక్రియలో భాగంగా 510 ఓట్లు పెరిగినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టు 4వ తేదీ వరకు సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,866 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,31,539 మంది, మహిళలు 1,23,315 మంది, ఇతరులు 12 మంది ఉన్నారు.

కొత్త పోలింగ్ కేంద్రాలపై దృష్టి...

1200 మంది ఓటర్ల లోపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడం ద్వారా స్వల్పంగా పోలింగ్ కేంద్రాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 5–10 పోలింగ్ కేంద్రాలు పెరుగుతాయని, అవి ఎక్కడ ఏర్పాటుచేయాలనే దానిపై దృష్టిసారించారు. ఇప్పటివరకు 97 లొకేషన్స్ ఉండగా ఆదనంగా మరికొన్ని ఏర్పాటుచేయనున్న దృష్ట్యా కొత్త లొకేషన్లను గుర్తించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో సమీప పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను సర్దు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి.

2025 జనవరి 6 వరకు ఓటర్ల వివరాలు..
పురుషులు: 1,31,446
మహిళలు: 1,22,898
థర్డ్‌జెండర్: 12
మొత్తం: 2,54,356

2025 ఆగస్టు 4 వరకు ఓటర్ల వివరాలు..
పురుషులు: 1,31,539
మహిళలు: 1,23,315
థర్డ్‌జెండర్: 12
మొత్తం: 2,54,866

ఏడు నెలల్లో పెరిగిన ఓటర్లు 510
ప్రస్తుతం ఉన్న పోలింగ్ బూత్‌లు: 229
కొత్తగా పెరగనున్న పోలింగ్ బూత్‌లు 5–10

మొబైల్ ఫోన్ దొంగల అరెస్టు


నిందితులు

రాంగోపాల్‌పేట్: మొబైల్ ఫోన్ స్నాచింగ్ చేసి తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితులను రాంగోపాల్‌పేట్ పోలీస్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... అన్నానగర్‌కు చెందిన శంకర్ పవార్ (19), కాలే శివ (21)లు రోడ్ల మీద బెలూన్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తుంటారు. ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి సమయంలో రసూల్‌పూరకు చెందిన ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన ఇద్దరు నిందితులు ఆయన చేతిలోని వివో మొబైల్ ఫోన్ లాక్కుని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. బాధితుడు రాంగోపాల్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా గురువారం వెంగళరావునగర్‌లోని కల్లు కాంపౌండ్ వద్ద నిందితులు ఉండగా అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం ఒప్పుకున్నారు. నిందితుల నుంచి ఫోన్‌తో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసికున్నారు.

IN THE COURT OF THE HON'BLE 1ST JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT SECUNDERABAD

O.S. NO. 314 OF 2022

Between:
CANARA BANK
(erstwhile SYNDICATE BANK),
AOC Centre Secunderabad Branch,
...PLAINTIFF
AND
SRI. ABBU BIN AWAZ & another
...DEFENDANTS

SUMMONS

To,
2) SRI. KHALID BIN AWAZ
Age about 46 years, R/o 23-530/3/2,
Krishna Nagar Colony, Macha Bollarum,
Secunderabad-500010

Take Notice that the Plaintiff has filed the above O.S. for recovery of money of Rs.7,88,370.90Ps. along with cost and subsequent interest against you. The summons/notices sent to you have been returned un-served now this Hon'ble Court doth order you to appear before this Hon'ble Court on 25-09-2025 at 10.30 A.M. either in person or through a pleader and show cause the prayer should not be considered failing which the O.S. will be decided as per law in your absence.

"BY ORDER OF THE COURT"
P.NAGA DURGA PRASAD
Advocate

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి


మెక్లెడ్‌గూడలో పర్యటిస్తున్న కార్పొరేటర్

రాంగోపాల్‌పేట్: వర్షాకాలంలో అధికారులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర సూచించారు. గురువారం ఆమె హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలైన మెక్లెడ్‌గూడ, నల్లగుట్ట, గైదీన్‌బాగ్, కరీం కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వర్షానికి కొట్టుకుని వచ్చిన బురదను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు సూచించారు. వరద నీటి పైప్‌లైన్, మ్యాన్‌హోల్స్‌లో మట్టి, చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. నాలాలో కూడా వరదనీరు సాఫీగా వెళ్లేలా చూడాలని, వరద ఎక్కువైతే లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద నీరు వెళ్లే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెత్తను కూడా ఎప్పటికప్పుడు తొలగించాలని లేనిపక్షంలో వర్షాలకు తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, కోమల్‌శర్మ, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సనత్‌నగర్: ఆరోగ్యకరమైన సమస్యలతో బాధపడుతున్న వారికి సకాలంలో సరైన వైద్యం అందించాలని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు బన్సీలాల్‌పేట డివిజన్ సీసీనగర్‌కు చెందిన మల్లేష్‌కు చికిత్స కోసం రూ.3.50 లక్షలు, బేగంపేట డివిజన్‌లోని పాటిగడ్డకు చెందిన జమునకు గుండె సంబంధ చికిత్స కోసం రూ.80వేల ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యింది. గురువారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో మంజూరు పత్రాలను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం అందించే విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, మహేష్ యాదవ్, కుమార్‌యాదవ్, కిషోర్, ఆరీఫ్, జనార్ధన తదితరులు ఉన్నారు.

అమ్మవారికి పోచంపల్లి పట్టు చీరలు

దేవాలయంలోనే నేస్తున్న నేత కార్మికులు

రాంగోపాల్‌పేట్: మోండాలోని కుమ్మరిగూడ రాజరాజేశ్వరీదేవికి దసరా నవరాత్రుల కోసం పోచంపల్లి పట్టు చీరలను ఆలయంలోనే తయారు చేసి సమర్పించనున్నారు. గురువారం దేవాలయ ఆవరణలోనే మగ్గంపై నేత పనిని కొమురవెల్లి ఆలయన ఈవో అన్నపూర్ణ ప్రారంభించారు. 10 పట్టు చీరలను ఇక్కడే తయారు చేసి అమ్మవారికి ఇవ్వడం గర్వించదగ్గ విషయం అని అన్నారు. దేవాలయ సత్సంగ్, అభివృద్ధి కమిటీ సభ్యులు, దాతల సహకారంతో అన్ని రకాల పూజలు ఎంతో వైభవంగా జరిపిస్తున్నారని ఆమె అభినందించారు. అమ్మవారి సేవకు ఎప్పుడు అందుబాటులో ఉండి తన వంతు సహకారం అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ఎస్ కుమారి, లలితా పారాయణ ప్రధాన కార్యదర్శి రుక్మిణి, అదనపు కార్యదర్శి నీలిమ, అరుణ, ఉమ, జయంతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుకుందామని తీసుకెళ్లి.. చితకబాది!

సనత్‌నగర్: మాట్లాడాలని చెప్పి ఇంట్లో నుంచి తీసుకువెళ్లి ఓ వ్యక్తిని చితకబాదిన సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట బాబూ జగ్జీవన్‌రామ్‌కాలనీ చెందిన సాయికిరణ్ (27) సెంట్రింగ్ పనులు చేస్తుంటాడు. ఈనెల 11న సాయంత్రం 6.50 గంటల సమయంలో కృష్ణ, ధనుంజయ్‌లతో పాటు మరికొంతమంది సాయికిరణ్ ఇంటికి వచ్చి నీతో మాట్లాడాలని చెప్పి మూసాపేట రాయల్ ఫంక్షన్‌కు తీసుకువెళ్లారు. కృష్ణ, అతని స్నేహితులు అసభ్యకరమైన భాషలో దూషిస్తూ దాడి చేశారు. తనను ఎందుకు కొడుతున్నారంటూ బాధితుడు ప్రశ్నించగా తన భార్యతో ఎందుకు మాట్లాడుతున్నావంటూ కృష్ణ అతడిని తీవ్రంగా కొట్టాడు. ధనుంజయ్ అనే వ్యక్తి సాయికిరణ్ తలపై రాయితో దాడి చేయగా తలకు తీవ్రంగా గాయమైంది. దీంతో బాధితుడు వారి నుంచి తప్పించుకుని సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిపై లైంగిక దాడి

యువకుడిపై కేసు నమోదు

సనత్‌నగర్: ప్రేమిస్తున్నానంటూ వెంటపడి యువతిపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బేగంపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లకుంటకు చెందిన యువతి ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న సమయంలో చింటూ (22) అనే యువకుడు పరిచయమయ్యాడు. పరిచయమైన కొన్ని రోజులకు చింటూ ఆమె పట్ల ప్రేమను వ్యక్తపరిచాడు. ఇందుకు ఆమె నిరాకరించింది. అయితే ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరంలో మరోసారి చింటూ తన ప్రేమ ప్రపోజల్‌ను ఆమె ముందుంచాడు. దీనికి యువతి కూడా అంగీకరించింది. అయితే చింటూ రసూల్‌పురా అన్నానగర్‌లో ఉండే తన స్నేహితుడి గదికి ఆ యువతిని తీసుకువచ్చి పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. రెండు నెలల తర్వాత ఆమె గర్భవతి కావడంతో విషయాన్ని చింటూ దృష్టికి తీసుకువచ్చింది. తనను పెళ్లి చేసుకోవాలంటూ పలుమార్లు వేడుకున్నా దాటవేస్తూ వస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలని ఉద్దేశ్యం తనకు లేదని చెప్పడంతో తాను మోసపోయానని భావించి బాధిత యువతి పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టిన వాహనాలు

తీవ్ర గాయాలు, కేసు నమోదు

సనత్‌నగర్: రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని స్కూటీ, అశోక్ లేల్యాండ్ ఆటో వాహనాలు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మహాలక్ష్మీ వేదికకు చెందిన రెగ్యుల రాజమల్లయ్య (60), భారతి దంపతులు ఈనెల 12న తమ కుమారుడిని తీసుకుని ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రికి వచ్చారు. అదే రోజు సాయంత్రం 4 గంటల సమయంలో ఎర్రగడ్డలోని అరేబియా మండి హోటల్ సమీపంలో రోడ్డు దాటుతుండగా స్కూటీ, అశోక్ లేల్యాండ్ ఆటో రాజమల్లయ్యను ఢీకొట్టాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం రెనోవా ఆస్పత్రికి తరలించారు. అయితే తన భర్త తీవ్రంగా గాయపడడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలంటూ భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.